**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : **విజయవాడ,**

**తేది : 03 మార్చి, 2022.**

# హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**- సిపిఐ(యం)**

రాజధాని వివాదానికి ముగింపు పలుకుతూ అమరావతిని అభివృద్ధి చేయాలని ఈరోజు హైకోర్టు ఇచ్చిన తీర్పును భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ స్వాగతిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అమరావతినే పాలన, శాసన రాజధానిగా కొనసాగించి దాని అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. రాజధాని కొరకు ల్యాండ్ పూలింగ్‌లో రైతుల నుండి తీసుకున్న భూములకు ఒప్పందం ప్రకారం ప్లాట్లు అప్పుజెప్పాలని ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. భూసమీకరణ చట్ట ప్రకారం రైతులకు, ఇతర వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అమరావతిని రాజధానిగా ప్రకటించడంతోపాటు అభివృద్ధిని వికేంద్రీకరించి వెనుకబడిన ప్రాంతాలకు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిధులు కేటాయించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్రం తక్షణం విడుదల చేయాలి. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర రాజధానికి 5 లక్షలే కేటాయించడం అన్యాయమేకాదు అవమానకరం కూడా. రాష్ట్రంపట్ల కేంద్రం వివక్షతను సిపిఐ(యం) తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేకహోదాతోపాటు విభజనచట్టం ప్రకారం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి